RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 219 గురువారం, ఆగస్టు 20, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# విదేశాలకు సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 19: ముఖ్యమంత్రి రేవంత్ విదేశీ పర్యటన ఖరారైంది. ఈ రోజు (బుధవారం) ఢిల్లీలో జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి హాజరవ్వనున్న ఆయన.. అనంతరం అదే రోజు సాయ ంత్రం బ్రిటన్ పర్యటనకు వెళ్లనున్నారు. అ క్కడి నుంచి అమెరికాకు వెళ్లనున్నారు. మొ ుత్తం 11 రోజుల పాటు సాగే ఈ పర్య టనలో అధికారికంగా పలు సమావేశాలు.. విశ్వ విద్యాలయా ల్లో భేటీలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11 రోజుల పాటు విదేశాల్లో పర్యటించనున్నారు. సీఎం రేవంత్ ఢిల్లీ లో పార్టీ అత్యున్నత విధాయక మండలి సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొంటున్నారు. ఆ తరువాత విదేశాలకు వెళ్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా యూకే, యూఎస్ లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పలువురు ఉన్నతాధికారులు కూడా సీఎంతో పాటు వెళ్తున్నారు. 11 రోజుల పర్యటన అనంతరం ఈనెల 30న వారు హైదరాబాద్‌కు చేరుకు ంటారు. యూకే పర్యటనలో భాగంగా ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ మరియు లండన్ యూనివర్సిటీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. అలాగే, ప్రసిద్ధ బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను సందర్శించడంతో పాటు, ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ ఫుట్‌బాల్ ప్రెజెంటేషన్‌కు హాజరవుతారు.వరుస సమావేశాలు..ఆయన కానున్నారు.

## పీఎం కేర్స్ ఫండ్‌లో రూ.8,452 కోట్లు..

### రూ.7846 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లతో రూ.469 కోట్ల వడ్డీ!



న్యూఢిల్లీ : పీఎం కేర్స్ ఫండ్‌కు సంబంధించిన ఆడిట్ వివరాలు కీలక అంశాలను వెల్లడించాయి. రూ.8,452.06 కోట్ల నిల్వల్లో రూ.7,846.65 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ డిపాజిట్లపై రూ.469.38 కోట్ల వడ్డీ వచ్చిందని తేలింది. మరోవైపు.. దేశీయ, విదేశీ విరాళాలు తగ్గాయి. 2024-25లో రూ.479.97 కోట్ల విరాళాలు రాగా.. రూ.87.85 లక్షలే ఖర్చు చేసినట్లు వెల్లడైంది. పీఎం కేర్స్ ఫండ్ ప్రారంభమైనప్పటి నుంచి రూ.14,766.95 కోట్ల విరాళాలు అందగా.. 2024-25 వరకు రూ.8,133.29 కోట్లు ఖర్చయ్యాయి.కరోనా మహమ్మారి వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం అందించేందుకు 2020లో ఏర్పాటు చేసిన పీఎం కేర్స్ ఫండ్ సంబంధించిన 2024-25 ఆర్థిక సంవత్సర ఆడిట్ వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఈ ఆడిట్ రిపోర్ట్ ప్రకారం 2025 మార్చి 31వ తేదీ నాటికి పీఎం కేర్స్ ఫండ్‌లోని మొత్తం నిల్వ రూ.8,452.06 కోట్లకు చేరింది. ఇందులో ఏకంగా రూ.7,846.65 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది. 2024-25లో ఫండ్‌కు వచ్చిన మొత్తం రసీదులు రూ.8,452.95 కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరం 2023-24లో ఈ మొత్తం రూ.7,188.63 కోట్లుగా ఉంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చిన వడ్డీ కూడా పీఎంక కేర్స్ ఫండ్‌కు ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. 2024-25లో వడ్డీ రూపంలో రూ.469.38 కోట్లు వచ్చినట్లు ఆడిట్ వివరాలు వెల్లడిస్తున్నాయి.

### రైతుల ఆదాయాన్ని పెంచడమే

## బ్యాంకుల లక్ష్యం

**: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్, ఆగస్టు 19: స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు కీలక సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని సూచించారు. రుణాలు ఇవ్వడమే కా కుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. మీసేవీజులకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు.

## వెనక్కి తగ్గిన విజయ్ సర్కార్..

### విద్యార్థులు నిరసనల్లో పాల్గొనకుండా ఆదేశాలు



తమిళనాడు: విజయ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో తమిళనాడు సర్కార్ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విద్యార్థులు నిరసనలు చేయ కుండా జారీ చేసిన ఆదేశాలను సర్కార్ వెనక్కి తీసుకుంది. వామ పక్ష పార్టీలు, తమిళనాడు కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు విద్యార్థులు దూరంగా ఉండేలా చూడాలని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజీల ప్రిన్సిపాళ్లకు కళాశాల విద్యా డైరెక్టరేట్ సూచించింది. ఈ ఆదేశాలపై తీవ్ర విమర్శలు రావ డంతో విజయ్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. తమిళనాడులో విద్యార్థులు నిరసనలు, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనకుండా చర్యలు తీసుకోవా లనిజారీ చేసిన ఆదేశాలపై తీవ్ర విమర్శలు రావడంతో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం వెనక్కి తగ్గింది. నిరసనల నుంచి విద్యార్థులను దూరంగా ఉంచాలని ఆగస్ట్ 17వ తేదీన తమిళనాడు కాలేజీ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను విజయ్ ప్రభుత్వం తాజాగా ఉపసంహరించుకుంది. దీంతో విద్యార్థుల నిరసనలపై విజయ్ సర్కార్ తీసుకున్న నిర్ణయం ఒక్కరో జులోనే మారడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమిళనాడులోని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు కళాశాల విద్యా డైరెక్టరేట్(డీసీఈ) నుంచి ఆగస్ట్ 17వ తేదీన కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. వామపక్ష పార్టీలు, తమిళనాడు కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టే ఆందోళనలు, నిరసన కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని అందులో సూచించారు. పాఠశాల విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని సర్కార్ ఆదేశించారు.విద్యార్థులు, యువత నిరసన కార్యక్రమాల్లో పాల్గొనకుండా చూసే అంశాన్ని అత్యవసరంగా పరిగణించాలని కూడా ఆ ఆదేశాల్లో విద్యా శాఖ డైరెక్టర్ పేర్కొ న్నారు. అంతేకాకుండా ఆయా ఆదేశించారు.

### బెంగాల్లో భారీ విజయంతో

## సత్తా చాటిన మమత..!



బెంగాల్ : పశ్చిమ బెంగాల్లో ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వరుస ఎదురుదెబ్బలు తింటున్న మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఇవాళ ఘన విజయం వరించింది. రాష్ట్రంలో జరిగిన ఓ కీలక ఎన్నికల్లో మమత పార్టీ టీఎంసీ సత్తా చాటు కుంది. అదీ భారీ తేడాతో అధికార బీజేపీని చిత్తు చేసి మరీ ఈ విజయం సాధించింది. దీంతో రాష్ట్రంలో ఇంకా మమత పార్టీ టీఎంసీ బలంగానే ఉందని నిరూపితవె ుంది.పశ్చిమ బెంగాల్ బార్ కౌన్సిల్ తాజాగా నిర్వహించిన ఎన్నికల్లో మమతా బెనర్జీ పార్టీ టీఎంసీ సత్తా చాటుకుంది. పార్టీ నిలబెట్టిన 15 మంది అభ్యర్థులు ఇందులో ఘన విజయం సాధించారు. మొత్తం 23 సీట్లకు జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మమత పార్టీ ఏకంగా 15 సీట్లు గెల్చుకుంది. ఇప్పటికే ఆయా సీట్లలో టీఎంసీ లాయర్లే ఉన్నారు. అయితే మరోసారి ఈ స్థానాల్ని మమత ప్రస్తుత పరిస్థితుల్లో నిలబెట్టుకోవడం సంచలనం రేపుతోంది. అంతే కాదు బార్ కౌన్సిల్ పైనా మమత పట్టును ఈ విజయం స్పష్టం చేసింది.పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం అధికారంలోకి ఉన్నప్పటికీ, మమత పార్టీ టీఎంసీ నుంచి వరుస ఫిరాయి ంపులతో పైచేయి సాధిస్తున్నప్పటికీ.. సీఎం సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ మాత్రం ఈ ఎన్నికల్లో కేవలం 3 సీట్లకు పరిమితమైంది. గతంలోనూ బీజేపీకి ఇక్కడ 3 సీట్లే ఉన్నాయి. ఇది న్యాయవాద వర్గాల్లో టీఎంసీ ప్రభావం ఇంకా కొనసా గు తోందని సూచిస్తోంది. ఎన్నికలు జరిగిన 23 స్థానాలకు గాను, టీఎంసీ 15 గెలుచుకోగా, బీజేపీ, లెఫ్ట్ ఫ్రంట్ చెరో మూడు, కాంగ్రెస్ రెండు స్థానాలను గెలుచుకున్నాయి. మహిళలకు ఐదు స్థానాలు రిజర్వ్ చేయగా, వాటిలో టీఎంసీ నాలుగు, కాంగ్రెస్ ఒకటి గెలుచుకున్నాయి. టీఎంసీ గెల్చిన అభ్యర్థులంతా మమతా చేసిన వారు విశేషం

## మాజీమంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్



హైదరాబాద్, ఆగస్టు 19 : మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు సంబంధించిన కోకాపేట్‌లోని నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సనత్ నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది.సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు సంబంధించి హరీశ్‌రావు పిలుపునివ్వడంతో పరిస్థితిని పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్దకు పోలీసులు చేరుకోవడంతో రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ వార్తతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సనత్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే, అడ్డుకునేందుకు తమను హౌస్ అరెస్ట్‌లు, అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## అమెరికాలో భారతీయుల ఘనత..

### 1,383 జెండాలతో గిన్నిస్ వరల్డ్ రికార్డు!



అమెరికా : అమెరికాలోని న్యూజెర్సీలో భారతీయ-అమెరికన్ సమాజం అరుదైన ఘనత సాధిం చింది. ఫ్లాగ్‌పోల్స్‌పై '250' సంఖ్యను 1,383 అమెరికా జెండాలతో రూపొందించారు. దీనికి గిన్నిస్ వరల్డ్ రికార్డు గుర్తింపు లభి ంచింది. ఈ 250 సంఖ్యను భారతీయ జెం డాలతో చుట్టుముట్టారు. కార్యక్రమంలో భారత కాన్సు లేట్ ప్రతినిధులు, స్థానిక అమెరికా ప్రజాప్రతినిధులు, నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు. భారత్-అమెరికా స్నేహం, భారతీయ-అమెరికన్ సమాజం ఐక్యతకు ఈ రికార్డు ప్రతీకగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.అమెరికాలో నివసిస్తున్న భారతీయుల సత్తా మరోసారి ప్రపంచస్థాయిలో చాటుకుంది. న్యూజెర్సీలోని పార్సిప్పనీ పట్టణంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంది. మొత్తం 1,383 అమెరికా జెండాలను ఫ్లాగ్‌పోల్స్‌పై ఏర్పాటు చేసి భారీ స్థాయిలో '250' అనే సంఖ్యను రూపొందించడం ద్వారా 'లార్జెస్ట్ ఫ్లాగ్‌పోల్ నంబర్' విభాగంలో కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పినట్లు నిర్వాహకులు తెలిపారు.ఆగస్ట్ 15వ తేదీన పార్సిప్పనీ, న్యూజెర్సీలోని వెటరన్స్ మెమోరియల్ పార్క్‌లో ఈ గిన్నిస్ రికార్డ్ కార్యక్రమం నిర్వహించారు. అమెరికా జెండాలతో రూపొందించిన చేశారు.

### వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్-1

## అక్రమాలపై కఠిన చర్యలు

**: సీఎం చంద్రబాబు**



అమరావతి, ఆగస్టు 19: యువత భవిష్యత్తుతో చెలగాటమాడే ఎలాంటి అక్రమాలనైనా సహించేది లేదని సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో చోటుచేసుకున్న అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకనంలో చోటుచేసుకున్న అక్రమాలపై అసెంబ్లీలో చర్చ ముగిసింది. ఈ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో తప్పులు చేయాలంటే భయపడేలా కఠిన శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గత పాలకుల హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారనడానికి ఇదో ఉదాహరణ అని సీఎం తెలిపారు. గ్రూప్-1 మూల్యాంకనం విషయంలో కోర్టుల సూచనలు.. ఆదేశాలను కూడా పట్టించుకోకుండా వ్యవహరించారని ఆరోపించారు. ప్రశ్నపత్రాల మూల్యాంకనాన్ని హైదరాబాద్‌లో నిర్వహించడం, హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లడం, కోర్టుకు తప్పుడు అఫిడవిట్ సమర్పించడం వంటి అంశాలను సీఎం ప్రస్తావించారు. కోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ కమిటీ, అనంతరం సిట్ దర్యాప్తులో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. యువత జీవితాలతో ఆడుకోవడం కంటే దారుణం మరొకటి లేదని, ఈ వ్యవహారంలో భాగస్వాములైన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఏపీపీఎస్సీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట మైన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వ్యక్తులు ముఖ్యం కాదని.. వ్యవస్థలు, సమాజం ముఖ్యమని అన్నారు. రాష్ట్ర యువత ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు అం డగా ఉంటామని చెప్పారు. టెక్నాలజీతో పాటు జాతీయ స్థాయి పరీక్షల్లో ఏపీ విద్యార్థులు అద్భుత ఇచ్చారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఒక్కో ఫైలుకు ఒక్కో రేటు

- పైసలు ఇవ్వందే..పనులు జరగవు తేల్చి చెబుతున్న అధికారులు
- ప్రజల పట్ల నిర్లక్ష్యం.. నాయకులకు 'రెడ్ కార్పెట్'
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు, ప్రజాసంఘాలు




**పరిగి, ఆగస్టు 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అ కార్యాలయంలో ప్రతీ పనికి పైసలు చెల్లించాల్సిందేనట ఒకవేళ పైసలు ఇవ్వకుంటే రోజులు తరబడి ఫైల్ పక్కకు పెడుతున్నట్టు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. కులం, ఆదాయం, జనన, మరణ ధృవీకరణ పత్రాలు కావాలన్నా, లేదంటే ఇతర రికార్డుల పనులు కావలసి వచ్చినా 'పైసలు ఇస్తేనే ఫైలు ముందుకు కదులుతోంది' అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికారా బాద్ జిల్లా పరిగి తహసీల్దార్ కార్యాల యంలో అక్రమాలు, అవినీతి పర్వం ఎల్లలు దాటుతోంది. సామాన్య ప్రజల సేవ కోసం ఏర్పడిన ప్రభుత్వ యంత్రాంగం, లంచాల వసూళ్లకు అడ్డాగా మారిందనే తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోజువారీ పనుల కోసం కార్యాలయానికి వచ్చే పౌరుల సమస్యలను పట్టించుకోవడానికి అధికారులకు సమయం దొరకడం లేదు కానీ, గంటల తరబడి కొందరు ప్రైవేటు వ్యక్తులు, రాజకీయ నాయకులతో కాలక్షేపం చేయడానికి మాత్రం సమయం పుష్కలంగా ఉంటోందని స్థానిక ప్రజలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మండిపడుతున్నారు.

**ఒక్కో డాక్యుమెంట్కు ఒక్కో రేటు'.. దోపిడీకి ఫిక్స్డ్ ధరకు స్కెచ్**

కార్యాలయంలో ఏ చిన్న సంతకం కావాలన్నా, ఫైలు ముందుకు కదలాలన్నా 'పైసలు ఇస్తేనే పని' అనే వాతావరణం నెలకొంది. కార్యాలయ సిబ్బంది, కొందరు అధికారులు కుమ్మక్కై ప్రతీ ప్రభుత్వ సేవకూ ఒక రేటును నిర్ణయించారని బాధితులు బహి రంగంగానే విమర్శిస్తున్నారు. విద్యార్థులకు, రైతులకు అత్యవసరమైన కులం, ఆదాయం సర్టిఫికెట్లను కూడా లంచాలు ఇస్తేనే గంటల్లో మంజూరు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వని పక్షంలో నిబంధనల పేరుతో వారం నుండి 15 రోజుల పాటు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నారని పౌరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి జనన, మరణ ధృవీకరణ పత్రాలు కావాలన్నా చెల్లించుకోవా ల్సిందే. క్షేత్రస్థాయి కంప్యూటర్ ఆపరేటర్ల నుండి పైస్థాయి అధికారుల వరకు లంచాల వ్యవస్థ ఒక చైన్ లాగా మారిపోయిందని ఆరోపణలు వస్తున్నాయి. పరిగి మండలం మిట్ట కోడూర్, యాబాజి గూడ, గ్రామాలకు చెందిన కొందరు కులం, ఆదాయం, నివాసం, సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకొని 15 రోజులు అవుతున్న సంబంధించిన పనులు చేసి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు.. పైగా అంత తొందరగా కావాలి అనుకుంటే డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ వారిని అడగడంతో ఒకసారి ఆగ్రహానికి గురై ప్రజలకు సేవ చేసేందుకు ఉన్నారా.. లేక పైసలు ఇచ్చే వారికి సేవ చేసేందుకు ఉన్నారా అని ప్రశ్నించడంతో మా పనులు చేయడం లేదంటూ వాపోయారు. ఈ రెండు గ్రామాలే కాదు చాలామంది ప్రజలను కూడా ఇలాగే చేస్తున్నట్టు ఆరోపిస్తున్నారు.

**వివాదాస్పద భూములకు పచ్చజెండా..**

సామాన్యుల చట్టబద్ధమైన పనులను పక్కనబెట్టిన కొందరు అధికారులు, డాక్యుమెంట్ రైటర్లతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కోర్టు కేసులు ఉన్న భూములు, వివాదాస్పద స్థలాలు, రికార్డుల్లో తేడాలున్న భూములకు కూడా వెనకా ముందూ చూడకుండా రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రజల సమస్యలకు పట్టింపు లేదు.. కానీ...**

దూరప్రాంతాల నుండి సొంత పనుల కోసం, సమస్యల పరిష్కారం కోసం వచ్చే సామాన్యులకు అధికారుల దర్శనం దొరకడమే గగనంగా మారింది. గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూసినా అధికారులు స్పందించడం లేదు. కానీ కొందరు స్థానిక నాయకులు, ప్రైవేటు వ్యక్తులు రోజంతా కార్యాలయంలోనే తిష్ట వేసి అధికారుల సీట్ల వద్దే కూర్చుంటున్నారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి వీలు లేకుండా ఈ వ్యక్తులు అడ్డుపడుతున్నారని, ఇట్టి విషయంపై తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లకు ఫిర్యాదు చేసినా వారు ఏమాత్రం పట్టించుకోకుండా ఆ వ్యక్తులతోనే గంటల తరబడి కాలక్షేపం చేస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

**వార్తలు రాసినా మారని అధికారుల తీరు..**

పనిపాట లేని ప్రైవేటు వ్యక్తులు కార్యాల యంలో రోజంతా తిరుగుతూ సామాన్య ప్రజల పనులకు ఆటంకాలు కలిగిస్తున్నా రంటూ ఇదివరకు పత్రికల్లో వార్తలు ప్రచురితమైనప్పటికీ, అధికారుల వైఖరిలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం. వార్తా కథనాలను సైతం లెక్కచేయకుండా యథావిధిగా అవినీతి, అక్రమాలకు తావిస్తుండటంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

**మేడం 'కు తెలియకుండానే సాగుతోందా..**

పరిగి తహసీల్దార్ కార్యాలయంలో నిత్యం బహిరంగంగా సాగుతున్న లంచాల దందాపై ఇప్పుడు వేళ్లు నేరుగా అగ్ర అధికారుల వైపే వేళ్లెబుతున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది నుండి కంప్యూటర్ ఆపరేటర్ల వరకు ప్రతీ ఒక్కరూ దర్జాగా లంచాలు వసూలు చేస్తుంటే.. "ఈ అవినీతి భాగోతం అంతా తహసిల్దార్కూ తెలిసే జరుగుతుందా" అనే తీవ్రమైన అనుమానాలు మండల ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

**జిల్లా ఉన్నత ధికారులు వెంటనే స్పందించాలి..**

పరిగి తహసీల్దార్ కార్యాల యాన్ని అవినీతి మయంగా మార్చిన అధికారు లపై, లంచాలు వసూలు

చేస్తున్న సిబ్బందిపై తక్షణమే విచా రణ జరిపించాలని వివిధ పార్టీల నాయ కులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపట్టి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పండుగల సాయన్న జయంతిని అధికారికంగా ప్రకటించడం అభినందనీయం

- బొంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుడిసె రాములు



**దోమ, ఆగస్టు 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడు పండుగల సాయన్న అని బొంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుడిసె రాములు కొనియాడారు. పండుగల సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడసె రాములు మాట్లాడుతూ... సాయన్న చేసిన సేవలు, ఆయన పోరాట స్ఫూర్తిని భావిత రాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆయన జయంతిని అధికారిక ఉత్సవంగా ప్రకటించి, తగిన గౌరవం అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బొంపల్లి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి హీరో నాగచైతన్య



- అక్కినేని అభిమానుల సందడి

**వికారాబాద్, ఆగస్టు 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగచైతన్య బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వ్యక్తిగత పని నిమిత్తం వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకోవడంతో కార్యాలయ ప్రాంగణంలో కొద్దిసేపు సందడి వాతావరణం నెలకొంది. తమ అభిమాన నటుడిని చూడటానికి అభిమానులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, నాగచైతన్యకు అవసరమైన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. పనులు ముగిసిన అనంతరం, తహసీల్దార్ ఆయనను గౌరవంగా కారు వరకు సాగనంపారు.

# పరిగి సబ్ జైలులో జిల్లా ఎస్పీ భద్రతా తనిఖీలు

**పరిగి, ఆగస్టు 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పరిగి సబ్ జైలులో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా భద్రతా ఆడిట్ నిర్వహించారు. జైలులోని భద్రతా ఏర్పాట్లు, ఖైదీల రక్షణ, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది విధులను పరిశీలించారు. జైలు పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. నిషేధిత వస్తువులు లోపలికి రాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు చేయాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్, జైలు సిబ్బంది సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. భద్రతా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని పేర్కొన్నారు. జైలు అధికారులు భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధులు, పరికరాల





వివరాలను ఎస్పీకి వివరించారు. ?ఈ తనిఖీల్లో జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, పరిగి డిఎస్పీ శ్రీనివాస్, ఏఆర్ డిఎస్పీ వీరేష్, పరిగి సీఐ కొండల్ రెడ్డి, పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్, పరిగి ఎస్ఐ మోహనకృష్ణ,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల ఆసుపత్రిలో కలెక్టర్ తనిఖీలు

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..
- పీహెచ్‌సీ సిబ్బంది వైఖరిపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం

**కుల్కచర్ల, ఆగస్టు 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందించ డంలో సిబ్బంది చూపుతున్న అలసత్వం, విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం వంటి ఫిర్యాదుల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ బుధవారం ఈ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ రాకతో ఆసుపత్రి వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. తనిఖీ సందర్భంగా ఆసుపత్రిలో చోటుచేసుకుంటున్న పరిస్థితులపై స్థానికులు, రోగులు కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేశారు. తాము ఎప్పుడు ఆసుపత్రికి వచ్చినా వైద్యులు,






ఇతర సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ఓ బాధితుడు తన ఆవేదనను వెళ్లగక్కాడు. ఉన్న కొద్దిమంది సిబ్బంది కూడా రోగుల పట్ల తీవ్ర అశ్రద్ధగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తున్నారని తెలిపారు. పేషెంట్ల ఆరోగ్య సమస్యలను పూర్తిగా వినకుండా, అసలు వ్యాధి ఏంటో నిర్ధారించకుండానే తూతూమంత్రంగా ఏదో ఒక మందు ఇచ్చి పంపించేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చిన్న చిన్న సమస్యలకు కూడా సరైన వైద్యం అందించకుండా, అవసరం ఉన్నా లేకపోయినా వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లతో సున్నితంగా, గౌరవంగా మాట్లాడి వారి బాధను తెలుసుకోవాల్సి ఉండగా, వచ్చి వెళ్లేలా చూస్తున్నారే తప్ప బాధ్యతగా వైద్యం అందించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది ప్రవర్తన వల్ల పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం సడలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ?రోగుల నుంచి వచ్చిన తీవ్రమైన ఆరోపణలు, ఆసుపత్రిలోని అసంతృప్తికర పరిస్థితులను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, వైద్యులు, సిబ్బంది తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన వైద్య పోస్టుల్లో ఉండి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆసుపత్రి హాజరు రిజిస్టర్, మందుల నిల్వలు, రిఫరల్ విధానంపై సమగ్ర పరిశీ లన జరిపి, తక్షణమే వ్యవస్థ ను చక్కదిద్దాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పేషెంట్‌కు నాణ్యమైన వైద్యం అందించి, తప్పనిసరి పరి స్థితుల్లో మాత్రమే ఉన్నత ఆసు పత్రులకు పం పాలని స్పష్టం చేశారు.

# ఒక్క క్లిక్ తో 80,000 మాయం

- జిల్లాలో భారీ సైబర్ మోసం




**ధరూరు ఆగస్టు 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వాట్సాప్ లింక్ క్లిక్ చేసి రూ. 80 వేలు పోగొట్టుకున్న బాధితుడు వికారాబాద్ జిల్లాలో సైబర్ మోసం వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం అల్లిపూర్ గ్రామంలో ఒక సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయకులను ఏ విధంగా బురిడీ కొట్టిస్తున్నారో తెలిపే సంఘటన ఇది. గ్రామానికి చెందిన బాధితుడి వాట్సాప్ నంబర్‌కు ఇటీవల ఒక ఆకర్షణీయమైన, అనుమానాస్పద లింక్ వచ్చింది. ఆ మెసేజ్ నిజమైనదేనని, ఏదో నమ్మదగిన సంస్థ నుండి వచ్చి ఉంటుందని పొరబడిన బాధితుడు ఏమాత్రం ఆలోచించకుండా ఆ లింక్ క్లిక్ చేశాడు. ?ఆ లింక్ ఓపెన్ చేసిన కొద్దిసేపటికే అసలు విపత్తు మొదలైంది. బాధితుడి ప్రమేయం లేకుండానే అతని బ్యాంక్ ఖాతా నుండి విడతలవారీగా డబ్బులు డ్రా కావడం ప్రారంభమయ్యాయి. వరుసగా రూ. 80,000 వరకు నగదు డ్రా అయినట్లు ఫోన్‌కు మెసేజలు రావడంతో అతడు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ఖాతాలోని నగదు మొత్తం మాయమైంది. తాను సైబర్ కేటుగాళ్ల మాయాజాలంలో చిక్కుకుని కష్టపడి దాచుకున్న సొమ్మును కోల్పోయానని గ్రహించిన బాధితుడు లబోదిబోమంటున్నాడు. నిమిషాల వ్యవధిలోనే రూ. 80 వేలు ఖాళీ అవ్వడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ ఘోర మోసంపై వెంటనే స్పందించి, బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యాడు. ఈ తరహా సంఘటనలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ తీవ్ర అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా వచ్చే తెలియని లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదు. ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురైతే వెంటనే '1930' టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలి.

# ప్రతిపక్ష నేతల గొంతు నొక్కడం ప్రజాస్వామ్యమా

- పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**పరిగి, ఆగస్టు 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సమస్యలు తెలుసుకునేందుకు వెళితే అరెస్టు చేస్తారా.. ఆస్పత్రికి వెళ్తే కాంగ్రెస్ బండారం ఎక్కడ బయటపడు తుందనే ఉద్దేశంతోనే ముందస్తు అరెస్టులంటూ పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు పిలుపు మేరకు సనత్ నగర్‌లోని టీఐఎమ్ఎస్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించేందుకు బయలుదే రుతున్న తరుణంలో పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. ఆసుపత్రి పర్యటనను అడ్డుకోవడానికి రాజేంద్రనగర్ పోలీసులు ఆయన ఇంటి వద్ద భారీగా మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు.



తన గృహని ర్బంధంపై పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిని పరిశీలించకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనని మండిపడ్డారు.ల

టీఐఎమ్ఎస్ ఆసుపత్రి నిర్మాణం, అక్కడ ప్రజలకు అందు తున్న వైద్య సేవలపై ప్రభుత్వం దాపరికం పాటిస్తోందని, తమ వైఫల్యాలు బయటపడతాయనే భయం తోనే ప్రతిపక్ష నాయకులను హౌస్ అరెస్టులు చేయిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను తమ రాజకీయ ప్రయోజ నాల కోసం దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. అక్రమ అరెస్టులకు భయపడి ఇంట్లో కూర్చునే ప్రసక్తే లేదని, ప్రజా సమస్య లపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని మహేష్ రెడ్డి స్పష్టం చేశారు

# సముద్రంలో గల్లంతైన 7 మంది

## మత్స్యకారులు ముమ్మరంగా గాలింపు

**కోనసీమ:** సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పారాదీప్‌కు సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో 'ముత్యాలమ్మ' పేరుతో ఉన్న పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ బోటు గల్లంతైన మత్స్యకారులు వెళ్లిన బోటేనా? అనే విషయాన్ని ప్రత్యేక బృందాలు పరిశీలిస్తున్నాయి. ఆగస్టు 3న కోనసీమ జిల్లా ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి 'ముత్యాలమ్మ' బోటులో ఏడుగురు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లారు. అనంతరం వారు గల్లంతయ్యారు. అప్పటి నుంచి వారి ఆచూకీ కోసం అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.సుమారు 300 నాటికల్ మైళ్ల పరిధిలో గాలింపు కొనసాగుతోంది. కోస్ట్‌గార్డ్‌కు చెందిన ఐదు నౌకలు, నేవీకి చెందిన రెండు నౌకలు గాలింపు చర్యల్లో పాల్గొంటున్నాయి.




అలాగే నేవీకి చెందిన రెండు అత్యాధునిక విమానాలతోనూ సముద్రంలో గాలిస్తున్నారు. గల్లంతైన మత్స్య కారుల కుటుంబాలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు. మత్స్య కారుల ఆచూకీ కోసం ఒడిశా, పశ్చిమ బెంగా ల్, అసోం తీర ప్రాంత రక్షణ విభాగా లతో సమన్వయం చేసుకుంటున్నారు. మరో వైపు, గల్లంతైన బోటులో సుమారు 1,000 లీటర్ల డీజిల్, 20 రోజులకు సరిపడా ఆహార నిల్వ లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సముద్ర వాతావరణం అనుకూల ంగా ఉండటంతో మత్స్యకారులు క్షేమంగా ఉండే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ మలుపు వద్ద అదుపుతప్పిన బైక్ యువకుడి మృతి




**కృష్ణా :** ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేస్తున్నా.. కొందరు వాహనదారుల్లో నిర్లక్ష్యం మాత్రం వీడటం లేదు. అతి వేగంగా వాహనాలను నడుపుతూ చివరకు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా, ఇలాంటి ప్రమాదమే కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలంలో చోటుచేసుకుంది. అతివేగంగా బైక్ నడిపిన ఓ యువకుడు.. మూలమలుపు వద్ద వాహనాన్ని అదుపు చేయలేకపోయాడు. బైక్ అదుపుతప్పడంతో రోడ్డుపై నుంచి పల్టీలు కొడుతూ ఎగిరి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడిని దేవరకొండ రాజేష్ (21)గా పోలీసులు గుర్తించారు. రాజేష్ ఉయ్యూరు నుంచి పామర్రు వైపు బైక్‌పై వెళ్తుండగా మంటాడ సెంటర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

ఈ ఘటన మరో సారి అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగే అనర్థాలను గుర్తుచేస్తోంది. రహదారులపై వేగం కంటే ప్రాణాలే ముఖ్యమని, ముఖ్యంగా మలుపులు, కూడళ్ల వద్ద వాహనాలను అప్రమత్తంగా నడపాల్సిన అవసరం ఉందని ఈ ప్రమాదం హెచ్చరిస్తోంది.

# ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్ మున్సిపల్ చైర్మన్

## ఎంపికతో అనేక ప్రయోజనాలు నారాయణ

**అమరావతి:** ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపికతో అనేక ప్రయోజనాలు ఉంటాయని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎన్నికల్లో నేరు ఎంపికైన వారికి బలమైన ప్రజామోదం ఉంటుందని అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రభావం మేయర్, మున్సిపల్ చైర్మన్‌పై ఉండదని స్పష్టం చేశారు. వీరిద్దరు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.అలాగే సుదీర్ఘ అభివృద్ధి ప్రణాళికలు అమలుపరిచే అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేయవచ్చునని చెప్పారు. పెట్టుబడిదారులు, పరిశ్రమలు, పర్యాటక రంగాన్ని మేయర్, చైర్మన్ యాక్టివ్‌గా ప్రమోట్ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. వీరిద్దరిపై రాజకీయ ప్రభావం తగ్గుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకూ అవసరమైన పనులు చేసే అవకాశం ఉంటుందని అన్నారు.అంతకుముందు అసెంబ్లీలో పురపాలక శాసనాల 4వ సవరణ బిల్లును మున్సిపల్ పరపాలన శాఖ మంత్రి నారాయణ ప్రవేశ పెట్టారు. దీనికి సంబంధించిన చట్ట సవరణ చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపిక ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరగనుంది. ఇప్పటి వరకూ వీరిద్దరిని పరోక్ష పద్దతిలో ఎన్నుకుంటున్న సంగతి తెలిసిందే.



# విజయవాడలో భారీ కార్పొరేట్ మోసం

**విజయవాడ:** విజయవాడలో భారీ కార్పొరేట్ మోసం వెలుగులోకి వచ్చింది. తప్పుడు సమాచారంతో యూనియన్ బ్యాంక్ నుంచి రూ. 24 కోట్లను నిందితులు కొట్టేశారు. యూనియన్ బ్యాంక్ ద్వారా లోన్ తీసుకున్న డబ్బుతో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేయకుండా లోన్ మొత్తాన్ని షెల్ కంపెనీల ద్వారా నిందితులు మళ్లించారు. ఈ క్రమంలో ఆ బ్యాంకు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 23.85 కోట్లకు బదులుగా కేవలం రూ. 25 లక్షల నిల్వలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఆలస్యంగా గుర్తించి సీబీఐకి యూనియన్ బ్యాంక్ ఏజీయం శ్రీకాంత్ పాత్రో ఫిర్యాదు చేశాడు. యూనియన్ బ్యాంక్ నుంచి ఓంకార విజయలక్ష్మి స్లైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోన్ తీసుకునట్లు ఆ బ్యాంక్ ఏజీయం తెలిపారు. బ్యాంక్ లోన్ రాగానే ఆరు నెలల్లోనే ఇద్దరు డైరెక్టర్ల రాజీనామా చేశారు. ఈ కేసులో నిందితులుగా డైరెక్టర్లు కోట భానుప్రసాద్, కోట శ్రావణి, కోట పృథ్వీ వెంకటతేజ, కోట రాహుల్ సాయి బాలాజీతోఅధికారులు చేర్చారు.



# మెగా డీఎస్సీపై వైసీపీ ఆందోళన ఏపీ మండలిలో హైటెన్షన్

**అమరావతి :** ఏపీ అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శాసనమండలిలో మెగా డీఎస్సీపై వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ వాయిదా తీర్మానాన్ని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు తిరస్కరించారు. ఈ నేపథ్యంలో చైర్మన్ పోడియం వద్ద వైసీపీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఆందోళనతో శాసనమండలిలో గందరగోళం నెలకొంది. డీఎస్సీపై చర్చ పెట్టాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. పోడియాన్ని చుట్టుముట్టి ఆ పార్టీ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మెడలో నల్ల కండవాలతో ఆ పార్టీ సభ్యులు సభకు వచ్చారు. వైసీపీ సభ్యులు ఆందోళనతో ఏపీ శాసన మండలిని చైర్మన్ కాసేపు వాయిదా వేశారు.వైసీపీ సభ్యులు సభను గౌరవించటం లేదు: మంత్రి నాదెండ్ల మనోహర్వైసీపీ సభ్యులు సభను గౌరవించటం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. చైర్మన్ సభను ఆర్డర్‌లో పెట్టాలని సూచించారు. చైర్మన్ టేబుల్‌ను కొడుతూ ఎందుకు నినాదాలు చేస్తున్నారని ప్రశ్నించారు. సభా మర్యాద కాపాడాల్సిన బాధ్యత సభ్యులపైనా ఉందని తెలిపారు. మనోహర్ వ్యాఖ్యలపై చైర్మన్ కొయ్యే మోషేను రాజు అసహనం వ్యక్తం చేశారు. సభా నిర్వహణ, నిబంధనల గురించి మీకు బాగా తెలుసు అని అన్నారు. వారిపై ఎలాంటి చర్యలు ఎలా తీసుకోవాలో మీకు తెలుసునని చెప్పారుసభ సంప్రదాయాల ప్రకారం జరగాలి: అచ్చెన్నాయుడు

సభ సంప్రదాయాల ప్రకారం జరగాలని ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్ హయాంలో కూడా మీరు చైర్మన్‌గా వ్యవహరించారని అన్నారు. రెడ్ లైన్ గీసి విపక్షాల వాళ్లు దాటి వస్తే సస్పెండ్ చేశారని ప్రస్తావించారు.

ఇప్పుడు కూడా అలాగే చేసేందుకు మీకు అధికారాలున్నాయని తెలిపారు. మూడు రోజులుగా సభకు అంతరా యం కలిగిస్తుంటే చర్యలు ఎందుకు తీసుకో వట్లేదని నిలదీ శారు. చైర్మన్‌ను కించపర చాలనే ఆలోచన తమకు లేదని.. ఆయనకు పవర్స్ ఉన్నాయని చెప్పారు.




# ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు

## ప్రభుత్వం సన్నాహాలు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ )శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని మొత్తం 100 అర్బన్ లోకల్ బాడీలకు (ఖూదీం) ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఇప్పటికే పాలకవర్గాల గడువు ముగిసిన 87 పురపాలక సంఘాలు ఉండగా, వచ్చే నవంబర్‌తో పదవీకాలం ముగియనున్న మరో 13 మున్సిపాలిటీలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఎన్నికలకు ముందస్తు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేసింది. అయితే ఈ రిజర్వేషన్ల ఖరారు సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది.

**ఓటర్ల జాబితా, వార్డుల విభజనపై దృష్టి..**

ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం, వార్డుల విభజన, ఇతర ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేసి నోటిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ప్రభుత్వం ఆదేశించింది. ఎన్నికలను సకాలంలో నిర్వహించేందుకు సం బంధిత శాఖలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించింది.

మరోవైపు 16వ ఆర్థిక సంఘం గ్రాంట్లు సాధించడమే లక్ష్యం గా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్ణీత సమ యంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఎన్నికలు పూర్తయితే స్థానిక సంస్థలకు ఎన్నికైన పాలకవర్గాలు ఏర్పడి పరి పాలన మరింత వేగవంతం కానుంది.

# పరిగి మున్సిపాలిటీలో కాంగ్రెస్

## సంస్థాగత బలోపేతంపై సమావేశం

**పరిగి, ఆగస్టు 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పరిగి మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో భాగంగా వార్డు, బూత్ మరియు పట్టణ కమిటీల ఏర్పాటుపై పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. పరిగి ఎమ్మెల్యే ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ధార సింగ్ సూచనలతో పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో ఈ భేటీ జరిగింది.పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయడం, వార్డు బూత్ కమిటీలతో పాటు పట్టణ కమిటీని సమర్థవంతంగా పునర్నిర్మించడంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రతి బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురామ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్. ముఖ్య నాయకులు: సీనియర్ నాయకులు కృష్ణ, పాలది శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, వైస్ చైర్మన్ కమల్, జిల్లా కార్యదర్శులు అక్బర్, రహీమ్ పటేల్. ?కౌన్సిలర్లు చంద్రయ్య, అయ్యుబ్, అఖిల శ్రీనివాస్, ఏజాజ్, గానమోని శ్రీనివాస్, యూసుఫ్, కుడుముల యాదయ్య, ఫిరంగి వెంకట రామిరెడ్డి, రవికాంత్ రెడ్డి, టౌర్యా నాయక్, బాలు, అఖిల్, మాణిక్యం, గౌతమ్, ఖలీల్. మహిళా విభాగం: మహిళా కాంగ్రెస్ నాయకులు రజిత రెడ్డి, కావలి లక్ష్మి, శశికళ, సరిత. మహిళా నాయకులు, యువజన నాయకులు, బి ఎల్ ఎలు, వార్డు స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు



# బలిమెల నీటి పంపకాలపై సమీక్ష

సీలేరు ఆంధ్ర, ఒడిశా ఉమ్మడి నిర్వహణలో ఉన్న బలిమెల జలాశయం నీటి వినియోగంపై ఇరు రాష్ట్రాల అధికారులు బుధవారం జీకే వీధి మండలం సీలేరు జెన్‌కో అతిథి గృహంలో సమావేశమయ్యారు. ఏ రాష్ట్రం తమ వాటాగా ఎంతెంత నీటిని వినియోగించుకున్నదనే అంశంపై సమీక్ష జరిపారు. 2025-26 నీటి సంవత్సరంలో ఒడిశా ఆంధ్ర కంటే 22.6865 టీఎంసీల నీటిని అధికంగా వినియోగించుకున్నట్టు లెక్కలు తేల్చారు. 2026- 27 నీటి సంవత్సరంలో జూలై నెలలో ఒడిశా తన వాటాగా 5.5065 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, ఆంధ్ర తన వాటాలో 4.1569 టీఎంసీల నీటిని వినియోగించుక ుంది. దీని ప్రకారం జూలై నెలలో కూడా ఒడి శా ఆంధ్ర కంటే 0.3596 టీఎంసీల నీటిని అధికంగా వినియోగించుకుంది. ప్రస్తుతం బలిమెల రిజర్వాయర్‌లో 22.7650 టీఎంసీ ల నీటి నిల్వలు, జోలాపుట్టులో 13.8497 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నట్టు లెక్కలు తేల్చారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బలి మెల జలాశయానికి 4,500 క్యూసెక్కులు, జోలాపుట్టుకు 1,5000 టీఎంసీల నీరు వచ్చి చేరుతుందని అంచనా వేశారు. దీని ప్రకారం బలిమెల, లెక్కలు తేల్చారు.

గురువారం,
ఆగస్టు 20, 2026

తెలంగాణ
డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు



# ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకురాలు రేఖా నాయక్‌పై కేసు నమోదు



**హైదరాబాద్ :** ధాన్యం కుంభకోణం కేసులో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు రేఖా నాయక్ ( పై పోలీసులు కేసు నమోదు చేశారు. రేఖా నాయక్ కు చెందిన రైస్ మిల్లులో రూ.40.96 కోట్ల ప్రభుత్వ ధాన్యం మాయమైనట్లు విజిలెన్స్ దాడులో అధికారులు గుర్తించారు. ఖానాపూర్ మండలం సత్తెనపల్లిలో రేఖా నాయక్ పేరిట ఉన్న ఏఆర్ఎస్ రైస్ మిల్లులో మూడు రబీ సీజన్లకు సంబంధించిన 9,639.962 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయమైనట్లు, మాయమైన ధాన్యం విలువ రూ.40.96 కోట్లు ఉంటుందని అధికారుల అంచనా వేసి కేసు నమోదు చేశారు.ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా మళ్లించా రని, ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేశారని అధికారుల నివేదికను రూపొందించారు.

రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఫిర్యాదుతో రేఖా నాయక్‌పై క్రైమ్ నంబర్ 165/2026 కింద ఖానాపూర్ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాళ్లకు రియల్ ఎస్టేట్‌మాకు పోరాటం తెలుసు హరీశ్‌రావు



ప్రభుత్వం మెడలు వంచి ప్రజల ఆస్తులకు రక్షణగా ఉంటామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 30, 40 ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. 22ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు చేసి మళ్లీ 22ఏ జాబితాలో పెట్టారని తెలిసిందని చెప్పారు.సీఎం రేవంత రెడ్డికి, మంత్రి పొంగులేటికి రియల్ ఎస్టేట్ తెలిస్తే.. బీఆర్ఎస్ పార్టీకి పోరాటం తెలుసని హరీశ్‌రావు అన్నారు. సమస్యను పరిష్కరిస్తారా.. ప్రజల కాళ్ల కింద నలిగిపోతారా.. అని ప్రశ్నించారు. ఒక్క ఎకరా కూడా 22ఏ కింద పెట్టలేదని 10 రోజుల క్రితం పొంగులేటి చెప్పారని, ఇప్పుడు అధికారులు తప్పు చేశారని చెబుతున్నారని విమర్శించారు. నిషేధిత జాబితా గురించి 4 నెలల క్రితమే సీఎం రేవంత్‌కు చెప్పానని మంత్రి కోమటిరెడ్డి చెప్పారని, ఆయన చెప్పినపుడే సీఎం ఎందుకు స్పందించలేదని నిలదీశారు.

దీన్నిబట్టి ఇదంతా సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటికి తెలిసే జరిగిందని స్పష్టంగా అర్థమవుతోందని హరీష్‌రావు అన్నారు. కోట్లాది ప్రజల ఆస్తులను ఇలా పెట్టే ధైర్యం అధికారులకు ఉంటుందా. అని మండి పడ్డారు. చీటికిమాటికి విచారణలు చేసే రేవంత్‌రెడ్డి.. దీనిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎంకు సంబంధం లేకపోతే పొంగులేటిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే తాము సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

### పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్
### సర్పంచ్ ఉప సర్పంచులకు నోటీసులు




**నాగర్ కర్నూల్ :** జిల్లాలోని కోడేరు మండలం ఎత్తం గ్రామ పంచాయతీ నిధుల దుర్వి నియోగంపై ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల ను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సస్పెన్షన్ చేశారు. ఈ సందర్భంగా ఎత్తం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారుకోడేరు మండలం ఎత్తం, ఎర్రన్న బావి తండా గ్రామపంచాయతీలకు చెందిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ నిధులను దుర్వినియోగం పరిచారని ఫిర్యాదులు రావడంతో విచారణ చేపట్టి ఇద్దరిని సస్పెన్షన్ చేశారు. ఇదే వ్యవహారంలో ఎత్తం గ్రామ పంచాయతీ సర్పంచ్ బి. లక్ష్మి, ఉపసర్పంచ్ బి. ధర్మరాజులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## సీఎం విలాసాలకు వందల కోట్లు ప్రభుత్వానికి పట్టని ప్రజల పాట్లు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**భీమ్‌గల్ / బాల్కొండ నియోజకవర్గం :** విలాసాలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ పట్టణ అభివృద్ధి పై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌కు ఇప్పటికే ఒక హెలికాప్టర్ ఉండగా నెలకు రూ. 5 కోట్లకు పైగా అద్దెతో ఏకంగా రూ.111 కోట్లు వెచ్చించి అదనపు హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకోవడం ఏ రకమైన పొదుపు అని ప్రశ్నించారు. మనుమడి కోసం రూ.10 కోట్లతో ఫుట్‌బాల్ కోర్టులు, మెస్సీ పర్యటనల పేరిట ప్రచార ఆర్భాటాలకు వందల కోట్లు, అందాల పోటీలకు 100 కోట్లు,శంషాబాద్ కనెక్టివిటీ ఉన్నప్పటికీ సొంత భూముల ధర పెరగడం కోసం కొడంగల్ నుండి శంషాబాద్ వరకు రూ.3,500 కోట్లతో 6 వరుసల రహదారిని చేపట్టడానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయా ంలో మంజూరు చేసి అభివృద్ధి ప్రాజెక్టులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని . గత కాంగ్రెస్ పాలనలో మూత పడ్డ వ్యవస్థలను తాము అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తూ, బిల్లులు నిలిపివేసి భీమ్‌గల్ అభివృద్ధిని తిరోగమనం వైపు నడిపిస్తున్నారని మండిపడ్డారు.

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగాకు ఊరట లైంగిక వేధింపుల కేసు కొట్టివేత



**హైదరాబాద్:**బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును న్యాయస్థానం కొట్టివేసింది. పెళ్లి పేరుతో ఓ యువతిని లైంగికంగా వేధించారని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కాంతారావుపై కేసు నమోదైంది. తన ప్రైవేట్ ఫొటోలతో కాంతారావు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.అదేవిధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో తన వద్ద నుంచి రూ.4 లక్షలు తీసుకుని మోసం చేశారని కూడా ఆమె ఆరోపించినట్లు తెలుస్తోంది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కాంతారావును అదుపులోకి తీసుకున్నారు. తనపై నమోదైన కేసును సవాల్ చేస్తూ రేగా కాంతారావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ఆయనపై నమోదైన కేసును కొట్టివేసింది.

## పరకాల ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుస్తా ఎవరు అడ్డొస్తారో చూస్తా మంత్రి కొండ సురేఖ కూతురు సంచలన వ్యాఖ్యలు



**వరంగల్ :** మంత్రి కొండా సురేఖ కూతురు కొండ సుష్మితా పటేల్ ముఖ్యమంత్రి రేవంత్, అతడి సోదరులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాను చేసే వ్యాఖ్యలపై స్పందిస్తే మీ జాతకం బయట పెడుతానని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి తానే పోటీ చేసి గెలుపొందుతానని ధీమాను వ్యక్తం చేశారు.బుధవారం మంత్రి కొండ సురేఖ జన్మదినం సందర్భంగా వరంగల్ జిల్లా గీసుకొండలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో పరకాల నుంచి తాను ఎమ్మెల్యేగా పోటీ చేసానని,రేవూరి ప్రకాశ్ రెడ్డి కాని, మీ తాత కానీ వచ్చి ఇక్కడ పోటీ చేయండని రేవంత్ కు సవాల్ విసిరారు.

అనవసరంగా తనను రెచ్చ గొట్టవద్దని హెచ్చరించారు. పరకాల ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేయించు. తాను అక్కడ పోటీ చేసి గెలుపొందుతానని అన్నారు. రేవూరి తనను రెచ్చగొట్టడం వల్లే తాను సభా వేధిక నుంచి సవాలు విసురుతున్నానని వెల్లడించారు.

## పోచారం శ్రీనివాసరెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్



**నిజామాబాద్ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఎమ్మెల్యే , మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి పై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ పీఏసీ సమావేశంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు సమావేశ మందిర గేటు వద్ద శాంతియుత నిరసన చేపట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను పోచారం శ్రీనివాసరెడ్డి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోచారం వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగేలా ఉన్నాయని నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ బీఫాంతో ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిపై పలు వ్యాఖ్యలు చేశారు.

నియోజకవర్గంలో పనులు కావడం లేదని, నిధులు విడుదల చేయడం లేదని పోచారం వాపోయారు.

మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి అడ్డంకులు సృష్టిస్తున్నారని పోచారం చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో దుమారా లేపాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కోట్లాది రూపాయాలతో నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, అయితే కాంగ్రెస్‌లోకి వస్తే మరింత అభివృద్ధి చేయవచ్చనే ఆశ నీరుగారిందని ఆరోపించారు

# మారుతున్న సవాళ్లకు అనుగుణంగా పోలీసు సిబ్బంది పునర్వ్యవస్థీకరణ డీజీపీ సి.వి.ఆనంద్



**హైదరాబాద్ :** మారుతున్న నేర స్వభావం, ప్రజా భద్రతకు ఎదురవుతున్న కొత్త సవాళ్లకు అనుగుణంగా తెలంగాణ పోలీసు శాఖలో మానవ వనరులను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు డీజీపీ సి. వి. ఆనంద్ తెలిపారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో బుధ వారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదం ప్రధాన సవాళ్లుగా ఉండగా, ప్రస్తుతం డ్రగ్స్ సైబర్ నేరాలు , ఆన్‌లైన్ బెట్టింగ్, పెట్టుబడి మోసాలు, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, ఆహార కల్తీ వంటి అంశాలు పోలీసులకు కొత్త సవాళ్లుగా మారాయని వెల్లడించారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎస్ఐబీ తదితర ప్రత్యేక విభాగాల నుంచి 513 మంది సిబ్బందిని ఎనిమిది విభాగాలకు అవసరాలకు అనుగుణంగా కేటాయించామని వివరించారు. వీరిలో ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు, 22 మంది ఎస్సైలు, 14 మంది ఏఎస్సైలు, 84 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 388 మంది కానిస్టేబుళ్లు ఉన్నారని తెలిపారు.కొత్త బాధ్యతలు అప్పగించే ముందు సిబ్బందిని వివిధ విభాగాల్లో రెండు నెలల పాటు అటాచ్‌మెంట్‌పై పనిచేయించామని అన్నారు. ప్రభుత్వ అనుమతితో ఆయా విభాగాల్లో పోస్టుల ఏర్పాటు ఆధారంగా తుది కేటాయింపులు చేశామన్నారు.కొత్త విభాగాల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ అకాడమీలో 11 రోజుల ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని డీజీపీ అన్నారు.

గతేడాది 835 మంది విద్యార్థుల్లో డ్రగ్స్ ఆనవాళ్లు గుర్తించినట్లు తెలిపారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా అడ్డుకోవడంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను ఇప్పుడే కాపాడుకోకపోతే భవిష్యతు లో పరిస్థితి మరింత తీవ్రంగా మారే ప్రమా దం ఉందని హెచ్చరించారు.

### సర్కార్ భూమిలో సీసీ రోడ్డు పట్టించుకోని అధికారులు

**మునిపల్లి:** ముంబయి జాతీయ రహదారికి అతి సమీప దూరంలో ఉన్న సర్కార్ భూమిని ఓ రైతుకు కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం అందించింది. బతుకుదెరువు కోసం ఇచ్చిన ప్రభుత్వ భూమిని అమ్ముకునే పనిలో నిమగ్నం అయ్యారు. ఇది అధికారులు నిత్యం విధులకు హాజరయ్యేందుకు వెళ్లే దారిలో ఉంది. కానీ వారు ఈ భూమివైపు దృష్టి సారించడం లేదు ఎందుకు అని మునిపల్లివాసులు ప్రశ్నిస్తున్నారు. మునిపల్లి మండలం బుధేరా చౌరస్తాలోని 90-సర్వే నంబర్‌లో ఉన్న ఈ భూమిలో కొంతమంది వ్యాపారులు తప్పుడు సర్వే నంబర్లు వేసి రిజిస్టర్ చేసుకుని ఇళ్లు

## ఆటోలకు క్యూఆర్ కోడ్ రక్షణ స్టిక్కర్లు




**కోదాడ:** ప్రయాణ సమయాల్లో మహిళలు, వృద్ధులకు విద్యార్థినులకు మెరుగైన భద్రత కల్పించడమే తమ విధి. 'మై ఆటో ఈజ్ సేఫ్ కార్యక్రమంలో భాగంగా ఆటోలకు క్యూఆర్ కోడ్ రక్షణ స్టిక్కర్లను ఏర్పాటు చేస్తున్నాం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. కోదాడలోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆటో డ్రైవర్లు, విద్యార్థినులకు ప్రయాణ భద్రతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రయాణించే మార్గంలో ఇబ్బందులు ఎదురైతే ఆటోలకు ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఎమర్జెన్సీ బటన్ నొక్కితే సంబంధిత పోలీస్ శాఖ అప్రమత్తమై రక్షణ కల్పిస్తుందని అన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ విధిగా లైసెన్స్ కలిగి ఉండి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజల రక్షణ భద్రత పోలీస్ శాఖ లక్ష్యం అని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లలో విద్యావంతులు ఉన్నారని, వారు సమాజాన్ని చైతన్యం చేయడలో భాగస్వాములు కావాలని కోరారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరేందుకు అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా చేపడుతున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే ఉన్నత భవిష్యత్తు చేరుకోవచ్చు అని వెల్లడించారు. దేశ భవిష్యత్తులో యువత ప్రధాన భూమిక పోషించాలని కోరారు. మత్తు పదార్థాలు సంఫరా చేస్తున్న, వినియోగిస్తున్న వారి సమాచారాన్ని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని విన్నవించారు. 8 ఆటోలకు క్యూఆర్ కోడ్ రక్షణ స్టిక్కర్లను ఏర్పాటు చేశారు.

ఈ సదస్సులో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్ నాయక్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, మై ఆటో ఈజ్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేశ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాదు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నడుపుతున్నడు జీవన్‌రెడ్డి



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వా న్ని నడపడం లేదని, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నడుపుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి విమర్శించారు. ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన సోదరులు అనుముల తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, జగదీష్ రెడ్డి, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి డైరెక్టర్‌లు ఉన్నారని అన్నారు.ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ నగరంతోపాటు, రంగారెడ్డి జిల్లాలోని భూములను ఆక్రమించుకుంటోదని జీవన్‌రెడ్డి ఆరోపించారు. వాళ్లు తలుచుకుంటే ఏ భూమినైనా తమ సొంతం చేసుకుంటున్నారని విమర్శించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు.

భూ ఆక్రమణలకు పాల్పడుతూ సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ముఖ్యమంత్రికి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు

## అర్హులైన ఓటరు మిగలకూడదు అనర్హుడు ఓటరు జాబితాలో చేరకూడదు సీఈవో

**హైదరాబాద్:** అర్హులైన ఓటరు మిగలకూడదు.. అనర్హుడు ఓటరు జాబితాలో చేరకూడదని ఉన్నతాధికారులకు తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎన్నిక సంఘం కార్యాలయంలో ఎస్ఐఆం-2026పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓలు, ఈఆర్ఓలతో సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని వారిని ఆదేశించారు. అనామలీస్, నో- మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. క్లెయిమ్స్, అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణలు చేపట్టాలని తెలిపారు.

జాబితాలోని కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని వారికి వివరించారు ఫారం 6, 7, 8పై క్లెయిమ్స్, అభ్యంతరాల పరి ష్కారం చేయ్యాలన్నారు. ఓటర్లకు నోటీసుల వివరాలు బీఎల్‌వోలు స్పష్టంగా చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

నో- మ్యాపింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.

# మంత్రి నాగేంద్ర రాజీనామా కోరుతూ విపక్షాలు

## ఆందోళన డిమాండ్‌ను తిరస్కరించిన కర్నాటక సీఎం



**బెంగుళూరు:** కర్నాటక క్యాబినెట్ నుంచి మంత్రి బీ నాగేంద్రను తొలగించాలని కోరుతూ ఆ రాష్ట్ర అసెంబ్లీలో విపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ఆ డిమాండ్‌ను కర్నాటక సీఎం డీకే శివకుమాం తిరస్కరించారు. రాజకీయ మనుగడ కోసం బీజేపీ, జేడీఎస్ పార్టీలు డ్రామా ఆడుతున్నాయని సీఎం ఆరోపించారు. నాగేంద్రను మళ్లీ క్యాబినెట్‌లోకి తీసుకోవడాన్ని సీఎం డీకే సమర్థించుకున్నారు. మహర్షి వాల్మీకి ఎస్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్కామ్‌లో ఆయన పాత్ర లేదని సీఎం చెప్పారు. మంత్రి నాగేంద్రను ఎందుకు తొలగించాలో నోటీసు ఇచ్చి, దానిపై చర్చ చేపట్టాలని సీఎం అన్నారు.
ఎటువంటి ఆధారాలు లేకుండానే ఎస్టీ మంత్రిని క్యాబినెట్ నుంచి తొలగించాలని చూసున్నట్లు సీఎం ఆరోపించారు. కేంద్రంలో కానీ, ఇతర రాష్ట్రాల్లో కానీ మంత్రులపైన కేసులు లేవా, మంత్రి నాగేంద్రపై ఉన్న కేసును వెరిఫై చేశామని, ఈడీ కేసులో ఆయన పాత్ర ఏమీ లేదని, వాల్మీకి కార్పొరేషన్ నుంచి 84 కోట్లు మాయం అయితే, దాంట్లో 79 కోట్లను రికవరీ చేశామని, కానీ నాగేంద్ర వద్ద ఏమీ దొరకలేదని సీఎం డీకే తెలిపారు. సీఎం సిద్ధరామయ్య కేబినెట్‌లో నాగేంద్ర మంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో కర్నాటక మహర్షి వాల్మీకీ ఎస్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో అవకతవకలు జరిగాయి. అయితే నాగేంద్ర రాజీనామా చేశారు. కానీ మళ్లీ ఆగస్టు 3వ తేదీన డీకే శివకుమార్ తన క్యాబినెట్‌లో నాగేంద్రను చేర్చుకున్నారు. 2024 జూలైలో వాల్మీకి కార్పొరేషన్ స్కామ్ కేసులో బళ్లారి ఎమ్మెల్యే నాగేంద్రను ఈడీ అరెస్టు చేసింది. ఆ ఏడాది అక్టోబర్‌లో బెంగుళూరులోని ప్రత్యేక కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. ఈడీ, సీబీఐ ఛార్జ్‌షీట్‌లో మంత్రి నాగేంద్ర పేరు ఉన్నది.

# ఆజమ్ ఖాన్ ట్రస్టు యూనివర్సిటీల్లో ఈడీ తనిఖీలు



**లక్నో:** సమాజ్‌వాదీ పార్టీ నేత ఆజమ్ ఖాన్‌కు చెందిన మౌలానా మొహమ్మద్ అలీ జౌహార్ ట్రస్టు, యూనివర్సిటీలో ఇవాళ ఇన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తనిఖీలునిర్వహిస్తున్నారు. మనీల్యాండరింగ్ కేసులో ఈ సోదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎస్పీ నేత ఆజమ్ ఖాన్ జైలు శిక్ష అనుభవిస్తున్నారు. రాంపూర్, షహరాన్‌పుర్, జామియా నగర్ ప్రాంతాల్లోని సుమారు 10 ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నారు. సీఆర్పీఎఫ్ భద్రత ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. షహరాన్‌పూర్‌లోని సీఏ ఇల్లు, రెండు కంపెనీలు, వాటి ప్రమోటర్ల ఇండ్లల్లో సోదాలు జరుగుతున్నాయి. వీరంతా ట్రస్టుతో లింకు ఉన్నారు. ప్రైవేటు కాంట్రాక్టుల ద్వారా ప్రభుత్వ కాంట్రాక్టు నిధులను మళ్లించి, ఆ నిధులను ట్రస్టు, వర్సిటీకోసం వాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లక్నోలో ఉన్న ట్రస్టు శాఖకు.. ఆజమ్ ఖాన్‌తో పాటు ఓ మాజీ మంత్రి, కుటుంబసభ్యులు ట్రస్టీలుగా ఉన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో 2006లో మొహమ్మద్ అలీ జౌహార్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. రాంపూర్‌లో ట్రస్టు ఆధ్వర్యంలో యూనివర్సిటీ నడుస్తున్నది. ఆ వర్సిటీలో ఉన్న 40 భవనాల్లో 38 బిల్డింగ్‌లను కూల్చివేయాలని రాంపూర్ డెవలప్మెంట్ అథారిటీ ఆదేశాలు జారీ చేసింది.

# ప్రియుడి కోసం కన్న కొడుకు కట్టుకున్న భర్తను

## దారుణంగా హతమార్చిన భార్య



**బెంగళూరు:** ప్రియుడి మోజులో పడిన ఓ మహిళ పేగు బంధాన్ని కాదనకుంది. అగ్నిసాక్షిగా మనువాడిన భర్త అభినందన్(35), రక్తం పంచుకుపుట్టిన బిడ్డ యుదువీర్ (4) దిండుతో ఊపిరాడకుండా చేసి అతి కిరాతకంగా హత్య ఆపైనా భర్త, కుమారుడు ఊపిరాడక చనిపోయడని నమ్మించేందుకు ప్రయత్నించిన హరిణి ఆమె ప్రియుడు వినయ్(30)ని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. వివరాల్లోకి వెళ్తే..కర్ణాటక రాజధాని బెంగళూరులోని చిక్కబాణవారంలో హరిణి, ఆమె భర్త అభినందన్, ఐదేళ్ల కుమారుడు నివసిస్తున్నారు. అన్యోన్యంగా సాగుతున్న వారి జీవితంతో ఇన్‌స్టాగ్రామ్ పరిచయం వారి కాపురంలో చిచ్చుపెట్టింది. ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న వినయ్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా హరిణితో పరిచయం ఏర్పడింది. అదికాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ విషయం హరిణి భర్త అభినందన్‌కు తెలియడంతో పద్ధతి మార్చుకోవాలని లేదంటే విడాకులు తీసుకొని వెళ్లిపోవాలని హెచ్చరించాడు.దీంతో తన భర్తను ఎలాగైనా వదిలించుకోవాలని నిర్ణయించుకున్న ఆమె తన స్నేహితుడి సహాయం కోరింది. ఇద్దరూ కలిసి పథకం రచించారు. ఆదివారం రాత్రి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత అభినందన్‌అ, తని కుమారుడు నిద్రపోయారు. అదే సమయంలో హరిణి తన స్నేహితుడు వినయ్‌తో కలిసి వారిద్దరిని దిండుతో అదిమి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు. ప్రారంభంలో భర్తను మాత్రమే చంపాలని అనుకున్నారు. అయితే కుమారుడు నిద్రలేచి ఆ దాడిని గమనించడంతో ఎవరికైనా చెప్తారనే భయంతోబాలుడిని కూడా ఊపిరి ఆడకుండా చేసి చంపారు. అనంతరం ఏమీ తెలియనట్లు నటించిన హరిణి నిద్రలేచి చూసేసరికి తన భర్త, కుమారుడు స్పృహ లేకుండా పడి ఉన్నారని సోమవారం పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మూడు నెలల క్రితం హరిణి వినయ్‌తో వెళ్లిపోయిందని అభినందను బంధువులు పోలీసులకు తెలపడంతో వారి అనుమానం బలపడింది. తమదైన శైలిలో విచారించడంతో నేరం ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# 600 మంది నిపుణుల తొలగింపు

## ఎన్టీఏలో భారీ ప్రక్షాళన



**న్యూఢిల్లీ:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో ప్రక్షాళన చేపట్టారు. సుమారు 600 మంది సబ్జెక్ట్ నిపుణులను తొలగించారు. వీరి స్థానంలో బోర్డులోకి కొత్త నిపుణులను నియమిస్తున్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదేశాల ప్రకారం ఈ మార్పులు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన ఎన్టీఏ రివ్యూ మీటింగ్‌లో మంత్రి జోషి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు కావాల్సిన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రశ్నాపత్రాల తయారీలో నాలుగు అంచెల విధానాన్ని అమలు చేయనున్నట్లు ఎన్టీఏ డైరెక్టర్ మంత్రి జోషికి వివరించారు. భద్రతను పెంచి, లోపాలను తగ్గించనున్నట్లు తెలిపారు.రాబోయే మూడు వారాల్లోగా సుమారు 25 మంది అధికారులను ఎన్టీఏలోకి తీసుకోనున్నట్లు డైరెక్టర్ జనరల్ చెప్పారు. ఎన్టీఏ ఆఫీసులను కొత్త ప్రదేశాలకు మార్చనున్నారు. సీఐఎస్ఎఫ్ దళాలను మోహరించే రీతిలో ఆఫీసులను ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల జరిగిన నీట్ యూజీ పేపర్ పరీక్ష లీక్, రద్దు ఘటనల నేపథ్యంలో విద్యాశాఖ కార్యదర్శి, ఎన్టీఏ డైరెక్టర్‌తో మంత్రి జోషి సమావేశం అయ్యారు. ప్రస్తుతం ఎన్టీఏ నుంచి 50 మంది సిబ్బందిని తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు. కొత్తగా 10 ప్రొఫెషనల్ లీడర్‌షిప్ పొజిషన్స్ ప్రకటించారు.
చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూర్టీ ఆఫీసర్, జనరల్ మేనేజర్ టెస్ట్ సెక్యూర్టీ, ఆర్ అండ్ డీ జనరల్ మేనర్ పోస్టులకు రిక్రూట్మెంట్ చేస్తున్నారు.
సైబర్ సెక్యూర్టీ, సైకోమెట్రిక్స్, క్వశ్చన్ పేపర్ డిజైన్ అంశాలపై ఫోకస్ పెట్టినట్లు మంత్రికి చెప్పారు. కాన్ఫిడెన్షియల్ ఆపరేషన్స్‌కు సంబంధించిన వ్యవస్థను సమూలంగా మార్చాలని మంత్రి ఆదేశించారు.

### దేశాధ్యక్ష ఎన్నికలు నిర్వహించండి

#### ఉక్రెయిన్ మాజీ రక్షణమంత్రి డిమాండ్




**కీవ్:** ఉక్రెయిన్‌లో దేశాధ్యక్ష ఎన్నికలను నిర్వహించాలని ఆ దేశ మాజీ రక్షణశాఖ మంత్రి మైఖేల్ ఫెడొరోవ్ తెలిపారు. ఎన్నికలపై జెలెన్స్కీ విధించిన బ్యాన్‌ను ఎత్తివేయాలని ఆయన కోరారు. గత నెలలోనే ఫెడొరోవ్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. వాస్తవానికి ఆయనపై ప్రభుత్వం వేటు వేసింది. 2024 మే నెలలో జెలెన్స్కీ అయిదేళ్ల టర్మ్ ముగిసింది. కానీ కొత్త ఎన్నికలను నిర్వహించేందుకు ఆయన తిరస్కించారు.రష్యాతో 2022 ఫిబ్రవరి నుంచి యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో మార్షియల్ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు జెలెన్స్కీ చెప్పారు. ఉక్రెయిన్ టాప్ కమాండర్లతో యుద్ధం విషయంలో వ్యూహాత్మక విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఫెడొరోవ్‌ను ఇటీవల తప్పించారు. ఫెడొరోవ్ తన వీడియో సందేశంలో జెలెన్స్కీ సర్కారును తప్పుపట్టారు. అవినీతి పెరిగిపోయిందని, బాధ్యత.. పాదర్శకత లేదని ఆరోపించారు. ప్రభుత్వం వ్యవస్థీకత సంక్షోభంలోకి వెళ్తోందన్నారు.

# ఇండిగో వెబ్‌సైట్‌లో టెక్నికల్ ఇష్యూ

## సవాల్‌గా మారిన టికెట్ బుకింగ్




దేశీయ విమానయాన మార్కెట్లో అతిపెద్ద సంస్థ ఇండిగో వెబ్‌సైట్ లో బుధవారం సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో పలువురు ప్రయాణికులు విమాన టికెట్లు బుక్ చేసుకోలేకపోయారు. ఢిల్లీ నుంచి పలు నగరాలకు వెళ్లేందుకు ఇండిగో వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు ఈ సమస్య ఎదురైంది. వేర్వేరు తేదీల్లో విమానాల కోసం వెతికినా అందుబాటులో ఉన్న సర్వీసుల వివరాలు కనిపించలేదని ప్రయాణికులు తెలిపారు. మరో ట్రావెల్ బుకింగ్ ప్లాట్‌ఫామ్‌లోనూ ఇండిగో టికెట్ బుక్ చేసుకునే సమయంలో సాంకేతిక సమస్య ఉన్నట్లు సందేశం వచ్చింది. కొద్దిసేపటి తర్వాత మళ్లీ ప్రయత్నించాలని సూచించింది. వెబ్‌సైట్ సమస్యపై పలువురు ప్రయాణికులు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' లో ఫిర్యాదు చేశారు. టికెట్లు బుక్ చేసుకోవడంతోపాటు ఆన్‌లైన్ చెక్-ఇన్ పూర్తి చేయడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యాయని పేర్కొన్నారు. విమానాల వివరాలు కనిపించకపోవడంతో తదుపరి ప్రక్రియకు వెళ్లలేకపోయామన్నారు. అయితే ఈ సాంకేతిక సమస్యకు కారణమేంటన్న దానిపై ఇండిగో ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సమస్య ఎంతమందిని ప్రభావితం చేసిందన్న వివరాలు కూడా వెల్లడించలేదు. దేశీయ విమానయాన మార్కెట్లో ఇండిగోకు 65 శాతానికి పైగా వాటా ఉంది. గత డిసెంబరులోనూ సంస్థ భారీ స్థాయిలో కార్యకలాపాల సమస్యను ఎదుర్కొంది. పైలట్ల రోస్టర్ నిర్వహణలో లోపాల కారణంగా సుమారు 4,500 విమానాలు రద్దయ్యాయి. దాంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజా ఘటనతో విమాన ప్రయాణాలకు సంబంధించిన డిజిటల్ సేవలపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. టికెట్ బుకింగ్, విమాన వివరాలు, ఆన్‌లైన్ చెక్-ఇన్ వంటి సేవలన్నీ వెబ్‌సైట్లు, యాప్‌లపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఇలాంటి సాంకేతిక సమస్యలు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

# పెను విషాదం సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌లో

## బంగారు గని కూలి 30 మంది మృతి



సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ దేశంలో పెను విషాదం చోటు చేసుకుంది. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక పశ్చిమ ప్రాంతంలోని అబ్బా వద్ద మంగళవారం ఓ బంగారు గని కూలిపోవడంతో కనీసం 30 మంది గని కార్మికులు మృతి చెందగా ..మరికొందరు అందులో చిక్కుకుపోయారని అధికారులు, స్థానికులు తెలిపారు. గనిలో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు సహాయక బృందాలు ముమ్మర చర్యలను చేపట్టాయి. అయితే వారు ప్రాణాలతో దొరికే అవకాశాలు చాలా తక్కువ ని ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఫ్లోరియన్ గగుండే అనే కార్మికుడు తెలిపారు. సహాయక బృందాలు, స్థానికులతో కలిసి గంటల తరబడి శ్రమించి కూలిపోయిన గని నుండి 30 మృతదేహాలను వెలికితీశారని, గాయపడిన కార్మికులకు చికిత్స అందిస్తున్నారని అధికారులు తెలిపారు.బురదలో కూరుకుపోయిన యువతీ యువకుల మృతదేహాలతో ఆ ప్రదేశమంతా హృదయ విదారకంగా మారింది. సహాయం కోసం పలువురు కోసం కేకలు వేయడంతో ఆ ప్రాంతమంతా యుద్ధభూమిని తలపించింది. బాధితకుటుంబాలను ఆదుకుంటామని అధికారులు తెలిపారు. కాగా, మధ్య ఆఫ్రికా గణతంత్రంలో చిన్న తరహా గనుల తవ్వకంలో వేలాది మంది పనిచేస్తుంటారు. ఇక్కడ గనులు కూలిపోవడం సర్వసాధారణం. గని కార్మికులకు సాధారణంగా తగినంత రక్షణ ఉండకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి.

### ఇమ్రాన్‌ఖాన్‌ను కలిసిన భార్య, సోదరి 9 నెలల తర్వాత తొలిసారి కలిసిన కుటుంబ సభ్యులు

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఆయన భార్య, సోదరి కలిశారు. తొమ్మిది నెలల తర్వాత ఇమ్రాన్‌ను కుటుంబ సభ్యులు కలిశారు. ఈ ఏడాది తొలిసారి. రావల్పిండిలోని అడియాలా జైలులో ఇమ్రాన్ ఖాన్ ఖైదీగా ఉన్నారు. అయితే, ఆయనను కలిసేందుకు కుటుంబ సభ్యుల్ని ప్రభుత్వం కొన్ని నెలలుగా అనుమతించలేదు. మధ్యలో ఆయన తరఫు లాయర్లు మాత్రమే కలిశారు. దీంతో ఆయన అనారోగ్యంపై చాలావార్తలు ప్రచారంలో ఉన్నాయి.ఈ నేపథ్యంలో ఆయనకు చికిత్స అందించాలని, కుటుంబ సభ్యులు కలిసేందుకు అనుమతివ్వాలని కోరుతూ ఆయన సన్నిహితులు ఇటీవల పాక్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు ఇమ్రాన్‌ఖాన్‌ను వెంటనే జైలు నుంచి ఇస్లామాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది. తగిన చికిత్స అందించాలని సూచించింది. ఇదే సమయంలో వారానికోసారి కుటుంబ సభ్యులు కలిసేందుకు అనుమతించింది. అలాగే, ఫోన్ల ద్వారా కూడా నిత్యం సంప్రదించవచ్చని తెలిపింది. దీంతో 9 నెలల తర్వాత ఇమ్రాన్ భార్య బుష్రా బిబి, ఇమ్రాన్ సోదరి నోరీన్ నాజి.. బుధవారం ఇమ్రాన్ ఖాన్‌ను కలిశారు. అడియాలాలోని జైలులో కలిసి దాదాపు 15 నిమిషాలపాటు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఇమ్రాన్ ఆరోగ్యంపై ఆరాతీశారు. ఆయనను కోర్టు ఆదేశాల ప్రకారం షిఫా ఆస్పత్రికి తరలించే అంశంపై జైలు అధికారులతో మాట్లాడారు.
కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు ఇమ్రాన్‌ను ఆస్పత్రికి తరలించే అవకాశం ఉంది.
అక్కడ ఆయన సెప్టెంబర్ 16 వరకు ఉంటారని కోర్టు సూచించింది. పూర్తి చికిత్స అనంతరం వైద్యుల బృందం తగిన నివేదిక ఇవ్వాలని సూచించింది.

# ప్రధానమంత్రి సహాయనిధిలో రూ8 వేల

## కోట్లు ఖర్చు పెట్టింది రూ.87 లక్షలు




ప్రధానమంత్రి సహాయనిధి (పీఎం కేర్స్ ఫండ్)లో రూ.8,452 కోట్ల నిధులు ఉండగా, అందులో రూ.87.85 లక్షల నిధులు మాత్రమే ఖర్చు పెట్టారు. అంటే 0.01 శాతం. ఈ విషయం తాజాగా జరిగిన ఆడిట్ సందర్భంగా కేంద్రమే వెల్లడించింది. 2023-2024, 2024-2025 సంవత్సరాలకు సంబంధించి పీఎం కేర్ ఫండ్ వివరాల్ని ప్రభుత్వం వెల్లడించింది. అంటే, ఆదాయం, వ్యయం సహా వివరాల్ని ప్రకటించింది. 2022-2023 తర్వాత రెండేళ్లుగా ఈ నిధులకు సంబంధించిన వివరాల్ని ప్రభుత్వం ప్రకటించలేదు. ఈ ఆడిట్ నివేదిక ప్రకారం.. 2024-25లో పీఎం కేర్ ఫండ్ ఆదాయం రూ.1,279.9 కోట్లుగా ఉంది. అంటే, అంతకుముందు ఏడాదితో పోలిస్తే 41 శాతం పెరుగుదల ఉంది. అయితే, విరాళాలు మాత్రం తగ్గాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.480 కోట్ల విరాళాలు మాత్రమే వచ్చాయి. మొత్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.8,452 కోట్ల నిధులు ఉండగా, ఇందులో రూ.87.85 లక్షలు (0.01 శాతం) మాత్రమే ఖర్చు చేశారు. భారీగా నిధులు ఉన్నప్పటికీ ఇంత తక్కువగా ఖర్చు చేయడాన్ని సమాచార హక్కు చట్టం కార్యకర్త అంజలి భరద్వాజ్ ప్రశ్నించారు. ఇదే సమయంలో ఈ వివరాల్ని తరచూ ప్రకటించకపోవడాన్ని కూడా ఆమె తప్పుబట్టారు. పీఎం కేర్స్ ఫండ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ 2020 మార్చిలో తొలిసారి ప్రారంభించారు. అప్పట్లో కోవిడ్ సందర్భంగా తలెత్తిన విపత్తును ఎదుర్కొనేందుకు విరాళాలు ఇవ్వాల్సిందిగా కోరుతూ ప్రధాని దీన్ని ప్రారంభించారు.

# నేను అంధభక్తురాలినే బాలీవుడ్ నటి

## వ్యాఖ్యలకు కంగనా రనౌత్ మద్దతు

బాలీవుడ్ నటి ఇషా కొప్పికర్ తాను ఓ గర్వించదగిన అంధభక్తురాలిని అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. రాజకీయ పార్టీల పట్ల కాకుండా దేశ ప్రగతిపై తనకు ఉన్న అచంచలమైన ప్రేమకు తాను భక్తురాలినంటూ ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ, ప్రముఖ నటి కంగనా రనౌత్ స్పందిస్తూ ఇషాకు పూర్తి మద్దతు తెలిపారు. దేశం పట్ల ఇషా ప్రదర్శించిన భక్తిని, దేశభక్తిని ఆమె కొనియాడారు.కేంద్రంలో అధికార పార్టీని పొగుడుతూ.. దేశ ప్రయోజనాలకంటే ఒక పార్టీకి బానిసలాగా కొమ్ముకాస్తూ గుడ్డిగా సమర్థించే వారిని నెటిజన్లు అంధభక్తులు అని పిలవడం ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పదాన్ని నటి ఇషా కొప్పికర్ సరికొత్త కోణంలో నిర్వచించారు. ఒక వీడియోలో ఇషా మాట్లాడుతూ, తాను ఆ పదాన్ని ఉపయోగించడానికి ఎలాంటి మొహమాటం లేదని తేల్చిచెప్పారు.అవును, నేను అంధభక్తురాలినే. నా దేశాన్ని ప్రేమించడం, అది ప్రగతి సాధించాలని కోరుకోవడం భక్తి అయితే, అవును... నేను గర్వంగా భక్తురాలిని, అంధభక్తురాలిని అని అన్నారు. అయితే తన భక్తి ఏ రాజకీయ పార్టీ పట్ల లేదు నా దేశం పట్ల మాత్రమే. నేషన్ ఫస్ట్ నేను ప్రభుత్వాన్ని ప్రశ్నించగలను, దాని విధానాలను విభేదించగలను.



అయినప్పటికీ నా దేశాన్ని హృదయపూర్వకంగా ప్రేమించగలను అని ఇషా వివరించారు. భారతదేశం పట్ల గర్వం గా ఉండటంలో ఎలాంటి తప్పులేదని, ఇక్కడే తాను జీవనోపాధి పొందుతున్నానని, అవకాశాలను అందుకుంటున్నానని పేర్కొన్నారు. ఇక ఇషా కొప్పికర్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియోను బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేస్తూ ఆమెకు సంఘీభావం తెలిపారు. ఇషా అభిప్రాయాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు చెప్పారు.

# బాల్రెడ్డి ఆయన బామ్మర్ది ఈయన

టైటిల్ నుంచే సినిమాపై ఆడియన్స్‌లో ఆసక్తిని పెంచుతుంటారు దర్శకుడు అనిల్ రావిపూడి. తొలి సినిమా 'పటాస్' నుంచి చూస్తే.. ఆయన టైటిల్స్ అన్నీ ప్రత్యేకంగానే ఉంటాయి. ప్రస్తుతం ఆయన వెంకటేశ్, కల్యాణ్ రామ్ కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్‌ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకూడా ఆయన భిన్నమైన పేరునే నామకరణం చేసినట్టు తెలుస్తున్నది.ఇది రాయలసీమ ఫ్యాక్షన్ నేపథ్యంలో సాగే కామెడీ ఎంటంటైనర్ కావడంతో ఈ సినిమాకు 'బాల్రెడ్డి బామ్మర్ది' అనే క్యాచీ టైటిల్‌ని అనిల్ ఖరారు చేశారట. అయితే.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సివుంది. సంక్రాంతికి విడుదల



కానున్న ఈ సినిమాలో వెంకీ సరసన కీర్తి సురేశ్ నటిస్తుండగా, కల్యాణ్‌రామ్‌కు జోడీగా కృతి శెట్టి కనిపించనున్నది. షైన్ స్క్రీన్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్.

# సస్పెన్స్ థ్రిల్లర్ ది రెడ్ బ్యాగ్

ది రెడ్ బ్యాగ్' చిత్రానికి మంచి హైప్ క్రియేట్ అయిందని, ఇప్పటివరకు రిలీజ్ చేసిన కంటెంట్ అందరికీ నచ్చిందని చెప్పారు చిత్ర నిర్మాత హరికృష్ణ సోమిశెట్టి. కబీర్‌సింగ్, ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక తదితరులు ప్రధాన పాత్రధారులుగా, రవి కుమార్ సీరపు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది.కొత్త సినిమాలను ఆన్‌లైన్‌లో స్ట్రీమ్ చేయడం

ఈ సందర్భంగా నిర్మాత హరికృష్ణ సోమిశెట్టి చిత్ర విశేషాలు తెలియజేశారు. ఆద్యంతం సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో సాగే చిత్రమిదని, కథలోని మలుపుల్ని ఎవరూ ఊహించలేరన్నారు. ప్రచార చిత్రాలకు సోషల్‌మీ




డియాలో అద్భుతమైన స్పందన లభించిందని, పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ సహకారంతో భారీ స్థాయిలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని ఆయన తెలిపారు.

# ఆలోచింపజేసే కథనం

## క్రిష్ జెన్ జీ బ్యాచ్

కాస్టింగ్‌పై కాకుండా కథపైనే ఎక్కువ శ్రద్ధపెట్టి, ఓ భిన్నమైన కాన్సెప్ట్‌ని ప్రేక్షకులకు అందించే ప్రయత్నంలో బిజీగా ఉన్నారు దర్శకుడు క్రిష్. పూర్తిగా కొత్త నటీనటులతో ఆయన ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. రీసెంట్‌గా డబ్బింగ్‌ని కూడా క్రిష్ పూర్తి చేశారు. మరో పదిరోజుల్లో ఫస్ట్ కాపీ రెడీ అవుతుందని, అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని ఇన్‌సైడ్ టాక్. క్రిష్ గత చిత్రాల మాదిరిగానే ఆలోచింపజేసే కథ, కథనాలతో ఈ సినిమా ఉంటుందట.ఈ సిని మాకు 'జెన్ జీ బ్యాచ్' అనే టైటిల్‌ని ఖరారు చేసినట్టు తెలుస్తున్నది. వాణిజ్య అంశా లతోపాటు భావోద్వేగాలకు పెద్ద పీట వేస్తూ తనదైన



శైలిలో క్రిష్ ఈ చిత్రాన్ని రూపొం దించినట్టు చిత్రబృందం చెబుతున్నది. ఫస్ట్‌ఫ్రే.మ్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై రాజీవ్‌రెడ్డి, జాగం మూడి సాయిబాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# శరవేగంగా మెగా158వచ్చే

## ఏడాది ప్రేక్షకుల ముందుకు

మెగాస్టార్ చిరంజీవి 158వ చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. బాబీ కొల్లి దర్శకత్వంలో కేవీఎన్ ప్రొడక్షన్ సంస్థ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది. 'వాల్తేరు వీరయ్య' వంటి సక్సెస్‌ఫుల్ మూవీ తర్వాత చిరంజీవి-బాబీ కొల్లి కాంబోలో రానున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే 40రోజుల షెడ్యూల్ పూర్తయిందని, దాదాపు సినిమా ప్రథమార్ధం మొత్తాన్ని తెరకెక్కించామని మేకర్స్ తెలిపారు.ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ అంశాల్ని బ్యాలెన్స్ చేస్తూ దర్శకుడు బాబీ అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చారని, భారీ స్థాయిలో డిజైన్ చేసిన యాక్షన్ ఎపిసోడ్స్ ఫస్టాఫ్‌లో హైలైట్‌గా ఉంటాయని చిత్రబృందం పేర్కొన్నది. ఈ నెల



22న చిరంజీవి జన్మదినం సందర్భంగా సినిమాకు సంబంధించిన కీలకమైన అప్‌డేట్ అందించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. అనస్వరరాజన్, నివేదా పేతురాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతాన్నందిస్తున్నారు.

# వినూత్న ప్రేమకథ దొరికిందా



హరిహరన్, శ్రీలేఖ, సుహానా జంటగా నటిస్తున్న 'దొరికిందా' చిత్రం మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. జాక్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వెంకటేష్ రెడ్డి, అశ్వద్ధ రాయల్ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి శ్యామలాదేవి క్లాప్‌నివ్వగా, నిర్మాత అశోక్‌కుమార్ కెమెరా స్విఛాన్ చేశారు.నేటితరం ప్రేమకథా చిత్రమిదని, వినోదప్రధానంగా సాగుతుందని, ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తామని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: షోయబ్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: జాక్.

# అత్యంత అందమైన దానివి నువ్వే

## త్రిషపై కామెంట్ సోషల్ మీడియాలో వైరల్

మొన్న తమిళనాడులో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో త్రిష ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె లుక్ సోషల్ మీడియాలో కూడా ఓ రేంజ్‌లో వైరల్ అయింది. తాజాగా ఆ వేడుకకు చెందిన మరిన్ని ఫొటోలను తన ఇన్‌స్టా ద్వారా షేర్ చేశారు త్రిష. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట సందడి చేస్తున్నాయి. పసుపురంగు చీరలో హుందాగా కనిపిస్తున్న త్రిషపై అభిమానులు ప్రశంసలను కురిపిస్తున్నారు. నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బు సైతం త్రిషను అభినందిస్తూ కామెంట్ పెట్టారు.ప్రస్తుతం ఈ కామెంట్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. 'నిన్ను ప్రేమించకుండా ఉండేందుకు నాకు ఒక్క కారణం చెప్పు. లోపల.. బయట అత్యంత



అందమైన దానివి నువ్వే..' అంటూ త్రిషను ఖుష్బు ప్రశంసించారు. త్రిష అందమే కాక, వ్యక్తిత్వాన్ని కూడా మెచ్చుకుంటూ ఆమె చేసిన కామెంట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్



వివేక్ దండు హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్'. గ్రామీణ నేపథ్యంలో పీరియాడిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. సి.హెచ్.రవికిషోర్ దర్శకుడు. సంగీర్తన విపిన్ కథానాయికగా నటిస్తున్నది. ఇటీవలే ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. పనసపల్లి అంటే సినీ ప్రియులకు కేంద్రం

కొత్త సినిమా విడుదలైందంటే ఊర్లో గోడలపై పోస్టర్స్ పడాల్సిందే. హీరో పనసపల్లి మెగా కామ్రేడ్స్ ఫ్యాన్స్ అధ్యక్షుడు. మరోవైపు కథానాయిక బాలకృష్ణ అభిమాన సంఘం ప్రెసిడెంట్. వీరిద్దరు రికార్డులపై పోటాపోటీలు పడటం మోషన్ పోస్టర్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఆద్యంతం చక్కటి వినోదంతో సాగే చిత్రమిదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎల్.రాజా, రచన-దర్శకత్వం: సి.హెచ్.రవికిషోర్.

# జనవరి 12 విడుదల వెంకటేష్ కళ్యాణ్ రామ్

## అనిల్ రావిపూడి చిత్రానికి అదిరిపోయే టైటిల్




టాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలి సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మరో భారీ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. విక్టరీ వెంకటేష్ మరియు నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా నటిస్తున్న ఈ మోస్ట్ అవేటెడ్ చిత్రానికి 'జనవరి 12 విడుదల' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. బావ బామ్మర్ది సౌజన్యంతో అనేది ఉప శీర్షిక.ఫుల్ లెంగ్త్ ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గరపాటి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, జీ స్టూడియోస్, సురేష్ ప్రొడక్షన్స్ మరియు ఎస్‌ఎంటి అర్చన సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. కుటుంబ కథాంశంతో సాగే ఈ వినోదాత్మక చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి ఈ సినిమాను సంక్రాంతి 2027 కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు ఈడీ విచారణకు

## హాజరైన నిధి అగర్వాల్



అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్ల ప్రమోషన్ వ్యవహారం టాలీవుడ్‌లో ఇంకా కలకలం రేపుతునే ఉంది. తాజాగా ఈ కేసులో ప్రముఖ నటి నిధి అగర్వాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు విచారించారు. బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేసిన కేసులో భాగంగా మనీలాండరింగ్ ఆరోపణలపై బుధవారం హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయంలో ఈ విచారణ కొనసాగింది.

విచారణ వివరాల ప్రకారం.. ఈడీ అధికారులు జారీ చేసిన నోటీసులకు స్పందించి నటి స్వయంగా విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లతో ఆమె కుదుర్చుకున్న ఒప్పందాలు, ప్రచార కార్యక్రమాలకు తీసుకున్న భారీ పారితోషికం, ఆర్థిక లావాదేవీల తీరుతెన్నులపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. ముఖ్యంగా ఈ చెల్లింపులు ఏయే మార్గాల ద్వారా జరిగాయి హవాలా రూపంలో నగదు బదిలీ జరిగిందా అనే కోణంలో ఈడీ అధికారులు కూపీ లాగుతున్నారు.తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ బెట్టింగ్ యాప్‌ల కేసులో ఇప్పటికే దాదాపు 21 మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ప్రమేయం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనిలో భాగంగానే కొద్ది రోజుల క్రితం తెలంగాణ సీఐడీ ఎదుట కూడా నిధి అగర్వాల్ హాజరై తన వాంగ్మూలాన్ని సమర్పించారు. ప్రస్తుతం మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసిన ఈడీ, ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తును మరింత వేగవంతం చేసింది.

# అక్కినేని త్రయం అదరగొట్టే లుక్స్ వెరైటీ ఇండియా

## మ్యాగజైన్ కవర్‌పై నాగ్ చైతూ అఖిల్




భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం (అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్) తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు.అతి త్వరలో రాబోయే ఈ ప్రత్యేక సంచిక కోసం అక్కినేని హీరోలు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో వారు సినిమా రంగంలో తమ కుటుంబం సాధించిన అరుదైన విజయాలు, తొమ్మిది దశాబ్దాల సినీ ప్రయాణం, నాటి అనుభవాలు మరియు నేటి తరానికి సంబంధించిన ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు.

అత్యంత ఆకర్షణీయమైన దుస్తుల్లో, స్టైలిష్ అప్పియరెన్స్‌తో ఉన్న ఈ అక్కినేని హీరోల ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడి యాలో వైరల్ అవుతున్నాయి.

# విజయ్ వ్యక్తిగత జీవితంపై కాదు పాలనపై మాట్లాడండి

## త్రిషకు మద్దతుగా నిలిచిన నటి సంజనా

తమిళనాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రముఖ నటి త్రిష పాల్గొనడంపై వస్తున్న రాజకీయ విమర్శలపై నటి సంజనా గల్రాని గట్టిగా స్పందించారు. ఈ వివాదంపై ఆమె మాట్లాడుతూ, ఒక మహిళను లేదా రాజకీయ నాయకుడి వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేయడం సరికాదని, దమ్ముంటే తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ చేపడుతున్న పాలన మరియు సేవలపై మాట్లాడాలని సవాల్ విసిరారు.తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన అధికారిక వేడుకల్లో త్రిష మొదటి వరుసలో కూర్చోవడం, ముఖ్యమంత్రి విజయ్‌తో సెల్ఫీలు మార్చుకోవడంపై ఒక పత్రికలో వచ్చిన



కథనం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై సంజనా స్పందిస్తూ, విజయ్‌పై వృత్తిపరంగా ఎలాంటి తప్పులు వెతకలేకనే కొందరు ఆయన వ్యక్తిగత జీవితాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. విజయ్ తీసుకుంటున్న తక్షణ నిర్ణయాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయని ఆమె కొనియాడారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.